జంతువుల్లో లైంగిక ప్రత్యుత్పత్తి

1. పురుష బీజకణాన్ని _____ అంటారు.
2. అంతర ఫలదీకరణంలో _____ కణాలను స్త్రీజీవి శరీరంలో ప్రవేశపెడతారు.
3. పేరమీషియం _____ ద్వారా లైంగిక ప్రత్యుత్పత్తి జరుపుతుంది.
4. పేరమీషియంలో రెండు కేంద్రకాలుంటాయి. ఒకటి _____ రెండోది _____.
5. పేరమీషియం సంయోగంలో రెండు సంయోగకాల జీవ పదార్థం _____ ద్వారా కలుస్తుంది.
6. ఒక సంయోగకంలోని _____ కేంద్రకం _____ ద్వారా ప్రయాణించి రెండో సంయోగకంలోని స్థిర ప్రాక్కేంద్రకంతో కలుస్తుంది.
7. సంయోగంలో _____ , _____ కలయిక వల్ల సంయుక్త కేంద్రకం ఏర్పడుతుంది.
8. వియోగకాల సంయుక్త కేంద్రకం _____ విభజనలు జరుపుతుంది.
9. వానపాము ద్విలైంగిక జీవి అయినప్పటికీ _____ కంటే ముందుగా _____ పరిణితి చెందడం వల్ల స్వయం ఫలదీకరణ జరగదు.
10. వానపాములో శుక్ర మాతృ కణాలు _____ లో శుక్ర కణాలుగా పరిపక్వం చెందుతాయి.
11. వానపాము, మరో వానపాము నుంచి గ్రహించిన _____ లను శుక్ర వాహికలో నిల్వ చేస్తుంది.
12. వానపాము ఫలదీకరణం _____ లో జరుగుతుంది.
13. ఈగలో ఫలదీకరణం చెందిన అండాలు విడుదలలో సహాయపడేది _____
14. ఈగలో ఫలదీకరణాన్ని _____ అంటారు.
15. స్వరకోశాలు _____ కప్పలో ఉంటాయి.
16. కప్పలోని ఏంప్లక్సరీ మెత్తలు _____ లో తోడ్పడతాయి.
17. మగ కప్పలో ముష్కాలు, శుక్ర నాళికల ద్వారా _____ లోకి తెరుచుకుంటాయి.
18. శుక్ర కణంలో కేంద్రకం _____ లో ఉంటుంది.
19. కప్ప అండంలో వర్ణకపదార్థంలో నల్లగా ఉండే భాగాన్ని _____ అంటారు.
20. కప్ప అండంలో పీతకం _____ ధ్రువం వద్ద నిల్వ ఉంటుంది.
21. ఆడ కప్పలో స్త్రీ బీజవాహికలు _____ లోకి తెరుచుకుంటాయి.
22. ప్రోటోజోవాలో _____ ప్రత్యుత్పత్తి జరుగుతుంది.
23. బాహ్య ఫలదీకరణం జరిపే జంతువులు _____.
24. అంతర ఫలదీకరణం జరిపే జంతువులు _____.
25. సంయుక్త బీజంలో _____ విభజనలు జరుగుతాయి.
26. ఒకే జంతువులో పురుష, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు ఉండే స్థితిని _____ అంటారు.
27. సంయోగం ద్వారా ప్రత్యుత్పత్తి జరిపే జీవి _____.

28. సంయోగం ఒక రకమైన _____ ప్రత్యుత్పత్తి.
29. ద్విధావిచ్ఛిత్తి వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందేందుకు పేరమీషియం జరిపే చర్య _____.
30. పేరమీషియంలో శారీరక చర్యలను నియంత్రించే కేంద్రకం _____.
31. పేరమీషియంలో సూక్ష్మ కేంద్రకం ఆధీనంలో ఉండే చర్య _____.
32. ఒక సంయోగకం ఉత్పత్తి చేసే పిల్లజీవుల సంఖ్య _____.
33. _____ చర్యలో పేరమీషియంలో కేంద్రక పదార్థం పరస్పర మార్పిడి జరుగుతుంది.
34. మెగాస్కోలెక్స్‌లో ముష్కాలు _____ ఖండితాల్లో ఉంటాయి.
35. వానపాములో గుడ్లతిత్తిని ఏర్పాటు చేసేది _____.
36. మగ కప్పలో ఎంప్లక్సరి మెత్తలు _____ లో సహాయపడతాయి.
37. మగకప్పలో _____ ను అంటి పెట్టుకొని ముష్కాలుంటాయి.
38. కప్పలో మూత్ర జననేంద్రీయ నాళంగా పనిచేసే నాళం _____.
39. కప్ప శుక్ర కణాలను _____ అంటారు.
40. కప్ప అండ కణాలను _____ అంటారు.
41. అండకణంలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ఉపయోగపడే శుక్ర కణ నిర్మాణం_____.
42. వానపాములో స్త్రీ బీజకోశాలు _____ ఖండితంలో ఉంటాయి.
43. వానపాము క్లైటెల్లమ్ _____ ఖండితాల్లో ఉబ్బి ఉంటుంది.
44. లైంగిక ద్విరూపకత చూపే జంతువులు _____.
45. స్త్రీపురుష జీవులు వేరుగా, నిర్దిష్టంగా ఉండటాన్ని _____ అంటారు.

జవాబులు

1. శుక్ర కణం; 2. శుక్ర కణం; 3. సంయోగం; 4. స్థూల కేంద్రకం, సూక్ష్మ కేంద్రకం; 5. జీవ పదార్థం వంతెన; 6. పురుషప్రాకేంద్రం, జీవపదార్థం వంతెన; 7. పురుషప్రాక్కేంద్రకం, స్త్రీ ప్రాక్కేంద్రకం; 8. సమ; 9. స్త్రీ బీజకోశాలు, ముష్కములు; 10. శుక్రాశయం; 11. శుక్రకణం; 12. గుడ్లకోశం; 13. అండశాబిక; 14. అంతర ఫలదీకరణం; 15. మగ; 16. సంపర్కం; 17. మూత్రపిండాలు; 18. తల; 19. జాంతవ ధ్రువం; 20. బృహత్ ఖండ ధ్రువం; 21. శరీర కుహరం; 22. అలైంగిక; 23. చేప, కప్ప; 24. సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు; 25. సమ విభజనలు; 26. ఉభయ లైంగికత; 27. పేరమీషియం; 28. లైంగిక; 29. సంయోగం; 30. స్థూల కేంద్రకం; 31. ప్రత్యుత్పత్తి; 32. 4; 33. సంయోగం; 34. 10, 11; 35. క్లైటెల్లం; 36. సంపర్కం లేక ప్రత్యుత్పత్తి; 37. మూత్రపిండాలు; 38. మూత్రనాళం; 39. మిల్ట్; 40. స్పాన్; 41. ఆక్రోజోం; 42. పదమూడో; 43. 14, 15, 16, 17; 44. క్షీరదాలు, పక్షులు; 45. లైంగిక ద్విరూపకత.